సాక్షి బాపట్ల

ఆదివారం । 25 । జూన్ । 2023



నాణ్యమైన ఆహారం అందించండి

నరసరావుపేట టౌన్: ఖైదీలకు నాణ్యమైన ఆహారం అందించాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి టి.ప్రవల్లిక అన్నారు. శనివారం ఆమె సబ్‌జైల్‌ను సందర్శించారు.



నరసింహస్వామి దర్శనం

గురజాల: జంగమహేశ్వరపురం లక్ష్మీ నరసింహ స్వామిని గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా కోర్టు జడ్జి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి, పదో అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వర్లు, సీనియర్ జడ్జి వెంకట శేషాద్రి, జూనియర్ సివిల్ జడ్జి డి.పర్మిళ దర్శించుకున్నారు.

రేపు అండర్-7 బాలబాలికల చెస్ పోటీలు

గుంటూరు వెస్ట్ (క్రీడలు): జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గుజ్జనగుండ్లలోని గ్రీన్ ల్యాండ్ స్కూల్లో అండర్-7 బాలబాలికల చెస్ పోటీలు నిర్వహిస్తామని టోర్నమెంట్ ఆర్గనైజర్ షేక్ పర్వీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



న్యూస్‌రీల్

పర్చూరు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి



పర్చూరు (చినగంజాం): పర్చూరు కోర్టును ప్రకాశం జిల్లా అదనపు న్యాయమూర్తి ఆర్.శివ కుమార్ శనివారం సందర్శించారు. కోర్టు పరిశీలనకు వచ్చిన ఆయన మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో పురాతన చోళుల కాలం నాటి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పర్చూరులో ఇటీవల నిర్మించిన 95 అడుగుల వీరాంజనేయ విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ నీలం ప్రభావతి ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. అనంతరం ఖాళీ అవుతున్న సూపరింటెండెంట్ పోస్టులో డాక్టర్ కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జూలై 1 నుంచి డాక్టర్ కిరణ్‌కుమార్ ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసీ) సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తారు.

27న ఆరు జిల్లాల్లో నిధి ఆప్‌కే నికత్

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు కృష్ణనగర్‌లోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 27న పీఎఫ్ పరిధిలోకి వచ్చే యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఇంద్రనీల్ ఘోష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈపీఎఫ్ యాక్ట్‌లో పథకాలు, సేవలపై వాటాదారులకు అవగాహన కల్పించేందుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఒంగోలులో ఈనెల 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్లలో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. యజమానులందరు విధిగా హాజరై ఫిర్యాదులు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదే విధంగా వాటాదారులు, ఉద్యోగులు, పింఛనుదారులు తమ సమస్యలను పరిష్కారానికి వీలుగా అధికారుల దృష్టికి తేవాలన్నారు. పొన్నూరు ఆర్టీసీ డిపో వద్ద ఉన్న మున్సిపాలిటీ సమావేశం హాల్, కృష్ణాజిల్లా పోరంకిలోని ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్, ప్రకాశం జిల్లా పాత సింగరాయకొండలోని పెరల్ డిస్టిలరీ ప్రైవేటు లిమిటెడ్, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, ముక్త్యాల కేసీపీ సిమెంట్స్, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, పల్నాడు జిల్లా యడ్లపాడు ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్‌లో జరిగే సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డీఆర్‌సీ సమావేశం హాలులో స్పందన

బాపట్ల: బాపట్లలో జిల్లాలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. స్పందన హాలులో వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించటం వలన డీఆర్‌సీ సమావేశం హాలులో స్పందన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించాలని సూచించారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 519.90 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.60 అడుగుల వద్ద ఉంది.

అన్నదాతల వర్షాతిరేకం

- వరి, పత్తి, మిరప సాగుకు సిద్ధమైన రైతులు
- జూలై మొదటి వారం నుంచి వరి
- రెండవ వారం నుంచి పత్తి సాగు
- విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసిన ప్రభుత్వం

విస్తారంగా వర్షాలు.. సాగుకు సన్నాహాలు



ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: ఈశాన్య రుతుపవనాల రాకతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అన్నదాతల మోము వికసించింది. పంటల సాగుచేసేందుకు అన్నదాతలు హలాలు పట్టి పొలాల వెంట సాగారు. భానుడి భగభగలతో ఎండిన పొలాలు వరుణుడి కరుణతో మెత్తబడి సాగుకు సై అంటూ అన్నదాతలకు ఆహ్వానం పలుకుతున్నాయి. ప్రభుత్వ సహకారంతో పంటల సాగుకు అన్నదాతలు సిద్ధమయ్యారు.

1,09,169 హెక్టార్లలో వరి..

జిల్లా వ్యాప్తంగా తగినంత వర్షం కురవడంతో అన్నదాతలు ఖరీఫ్ సాగుకు సమాయత్తమయ్యారు. జూన్ నెలలో ఇప్పటివరకు 57.11 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటికే 71.11 మి.మీ వర్షం కురిసింది. దీంతో రైతులు సాగుకు సన్నద్ధం అయ్యారు. ప్రధానంగా ఖరీఫ్‌లో 1,09,169 హెక్టార్లలో వరిపంట సాగు చేయాల్సి ఉంది. వేమూరు, రేపల్లె, బాపట్ల, చీరాల, అద్దంకి, పర్చూరు ప్రాంతాల్లో రైతులు అధికంగా వరిసాగు చేయనున్నారు. కృష్ణా, సాగర్‌ల పరిధిలోని ప్రధాన కాలువల ద్వారా వరిసాగుకు ప్రభుత్వం సాగునీరు అందించనుంది. పర్చూరు, మార్టూరు, అద్దంకి ప్రాంతాల్లో 11,047 హెక్టార్లలో మిరపసాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి మిరపసాగు ప్రారంభం కానుంది. పర్చూరు, మార్టూరు, అద్దంకి ప్రాంతాల్లో 5582 హెక్టార్లలో రైతులు పత్తిపంటను సాగుచేస్తారు. ఖరీఫ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్నదాతలకు అన్నిరకాల సహకారం అందిస్తోంది.

అందుబాటులో విత్తనాలు..

ఇప్పటికే జిల్లాలో 20,163 క్వింటాళ్ల జీలుగ, జనుము, పిల్లిపెసర, పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం రాయితీతో ప్రభుత్వం పంపిణీ చేసింది. రైతులకు అవసరమైన మేరకు వరివిత్తనాలను అందుబాటులో ఉంచింది. బాపట్ల వ్యవసాయ పరిశోధన స్థానం, బాపట్ల అగ్రికల్చరల్ కాలేజీతోపాటు ప్రైవేటు డీలర్ల వద్ద విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు క్వింటాకు రూ. 500 సబ్సిడీతో 2500 క్వింటాళ్ల వరి విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నారు. పత్తి సాగుకు అవసరమైన 23,700 క్వింటాళ్ల బీటీ హైబ్రిడ్ విత్తన ప్యాకెట్లు, 260 క్వింటాళ్ల వివిధ మిరప విత్తనాలను ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉంచారు.

కరువు తీరా ఎరువులు..

ఖరీఫ్ సాగుకోసం ప్రభుత్వం రైతులకు అవసరమైన మేరకు ఎరువులను సిద్ధంగా ఉంచింది. ఖరీఫ్ సీజన్‌కు 61,766 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని జిల్లా వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇప్పటికే 9899 టన్నుల యూరియా, 2402 టన్నుల డీఏపీ, 503 టన్నుల పొటాష్, 13499 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 2284 టన్నుల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువులను అందుబాటులో ఉంచారు. అవసరమైన మేరకు రైతులకు తగినంత ఎరువులను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఎరువులు జిల్లాలోని గోదాముల్లో సిద్ధంగా ఉన్నాయి.

ఖరీఫ్ సాగుకు ఏర్పాట్లు



జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగానే నమోదైంది. ఖరీఫ్‌లో రైతులు వరి, పత్తి, మిరప పంటలు సాగుచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. రైతుల కోసం తగినంతగా విత్తనాలను అందుబాటులో ఉంచాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీ వరి విత్తనాలను అందిస్తున్నాం. అన్నిరకాల రసాయన ఎరువులను తగిన మోతాదులో సిద్ధం చేసి ఉంచాం. రైతులకు ఖరీఫ్‌లో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూస్తాం.

– అబ్దుల్ సత్తార్, జిల్లా వ్యవసాయాధికారి

రేపటి నుంచి దూరవిద్య సప్లిమెంటరీ పరీక్షలు

డీఈఓ కె.శామ్యూల్

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (దూరవిద్య) ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 26వతేదీ నుంచి జూలై 4 వరకు జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ శనివారం తెలిపారు. నరసరావుపేట, సత్తెనపల్లిలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాలలో 979 మంది పదవ తరగతి విద్యార్థులు, ఏడు పరీక్ష కేంద్రాలలో 2105 మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు అరగంట ముందుగా హాజరు కావాలని సూచించారు. ఇంటర్మీడియేట్ జనరల్, వృత్తి విద్యా కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలను జులై 5వతేదీ నుంచి 7వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను నోఫోన్ జోన్‌గా ప్రకటించామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో సహా ఎవరూ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాలకు తీసుకురాకూడదని స్పష్టం చేశారు.

అంతటా వర్షాలు

కొరిటెపాడు(గుంటూరు) : 'నైరుతి' ప్రభావంతో గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు అత్యధికంగా పొన్నూరు మండలంలో 42.4 మిల్లీ మీటర్లు వర్షం పడగా, అత్యల్పంగా ఫిరంగిపురం మండలంలో 2 మి.మీ వర్షం పడింది. సగటున 16.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.. కాకుమాను మండలంలో 38.4 మి.మీ., చేబ్రోలు 36, పెదనందిపాడు 35.4, వట్టిచెరుకూరు 29.8, ప్రత్తిపాడు 23.2, తెనాలి 14.8, పెదకాకాని 11.4మి.మీ చొప్పున వర్షం పడింది.

'గురు'తర బాధ్యతలు మీరితే చర్యలు

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ముఖ్యభూమిక ఉపాధ్యాయులదే
- రేపల్లె ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ ఆకస్మిక తనిఖీలు



వినోభా బావే స్కూల్‌లో పౌష్టికాహారాన్ని పరిశీలించి, విద్యార్థులతో ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

రేపల్లె: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విలువలతో, నాణ్యతతో కూడిన విద్యాబుద్ధుల్ని అందించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. పట్టణంలోని త్రిబుల్ ఎస్, వినోభాబావే, తదితర ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ఎక్కువగా పేద విద్యార్థులే వస్తారని, అటువంటి వారిని కార్పొరేట్‌కు దీటుగా విద్యాబుద్ధుల్ని అందించి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటంలో ముఖ్యభూమిక ఉపాధ్యాయులదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆశయం, లక్ష్యాలు సిద్ధించాలంటే ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. పాఠశాలలో రికార్డుల నిర్వహణ తప్పనిసరని చెప్పారు.

సమయపాలన తప్పనిసరి..

ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా నిర్వర్తించాలన్నారు. సమయ పాలన పాటించకపోయినా, విధి నిర్వహణలో అలసత్వం వహించినా, వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభ సమయానికి హాజరై, బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేసుకుని పాఠశాలల నుంచి బయటకు వెళ్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. అటువంటి ఉపాధ్యాయులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించని వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యత, రుచితో కూడిన భోజనం అందించాలని ప్రవీణ్‌ప్రకాష్ భోజన నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, వస్తు సామగ్రిని నూరు శాతం త్వరితగతిన పంపిణీ చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఎంఈఓ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడాలి

- ఎమ్మార్పీకి మించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు
- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఈశ్వరరావు



మాట్లాడుతున్న విజిలెన్స్ ఎస్పీ ఈశ్వరరావు, వేదికపై డీఏఓ నున్న వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి

కొరిటెపాడు(గుంటూరు): దేశంలోనే గుంటూరు జిల్లాకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఈశ్వరరావు స్పష్టం చేశారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని ఫర్టిలైజర్స్ కల్యాణ మండపంలో విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపుల డీలర్లకు శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గుంటూరు జిల్లాకు వాణిజ్య పంటల ఖిల్లాగా దేశంలోనే పేరు ప్రతిష్టలు ఉన్నాయని, ఆ పేరును కాపాడాలని సూచించారు. విత్తనాల నాణ్యతపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకరిద్దరు డీలర్లు చేసే చిన్న చిన్న తప్పులకు డీలర్లందరూ ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్లు అనుమతి లేని విత్తనాలను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విక్రయ కేంద్రాల వద్ద విధిగా ధరల పట్టికతో పాటు స్టాక్ వివరాల బోర్డులు వేలాడదీయాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయాలన్నారు. సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వజ్రాల వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీకి లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అవగాహన సదస్సులో గుంటూరు ఏడీఏ టి.శ్రీనివాసరావు, విజిలెన్స్ ఏఓ వాసంతి, వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సునీల్‌కుమార్, డీఏఓ కార్యాలయం టెక్నికల్ ఏఓ గౌతం ప్రసన్న, రమణకుమార్, అంజిరెడ్డి, జిల్లాలోని విత్తన, పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

సాక్షి మీడియా గ్రూప్, ఆర్‌సీ ఎగ్జామ్స్ సంయుక్త ఆధ్వర్యంలో

గ్రూప్-2 ఉద్యోగ పరీక్షలపై

ఉచిత అవగాహన సదస్సు

- టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు
- ప్రామాణిక స్టడీ మెటీరియల్

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఎత్తున గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 1000 వరకు గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాక్షి ఎడ్యుకేషన్.కామ్ (sakshieducation.com)రాష్ట్రంలోని ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ ఆర్‌సీ ఎగ్జామ్స్ కలిసి జూలై 2వ తేదీ (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గుంటూరు మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాల ఎదుట ఉన్న శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. గత కొన్నేళ్లుగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు సాక్షి ఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికీ తెలిసిందే.

లెజండరీ ఫ్యాకల్టీతో..

ఈ అవగాహన సదస్సుకు రాష్ట్రంలోనే లెజండరీ ఫ్యాకల్టీలైన బి.కృష్ణారెడ్డి (పాలిటీ), అబ్దుల్ కరీం (హిస్టరీ), సి.హరికృష్ణ (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఎండీ పాషా (ఎకానమీ), ప్రొఫెసర్ చింతా గణేష్ (సోషియాలజీ), మట్టపల్లి రాఘవేంద్ర (కరెంట్ అఫైర్స్), శంకర్ రెడ్డి (మెంటల్ ఎబిలిటీ), జల్లు సద్గుణరావు (జాగ్రఫీ) హాజరు కానున్నారు. అవగాహన సదస్సుతో పాటు అదేరోజు టాలెంట్ టెస్ట్ నిర్వహించి జిల్లాలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రామాణిక స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నారు. త్వరలోనే వెయ్యికి పైగా గ్రూప్-2 ఉద్యోగాలు రానుండటం, దీనికి తోడు గ్రూప్-2కు కొత్త సిలబస్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఈ అవగాహన సదస్సులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. అవగాహన సదస్సు, టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యే విద్యార్థులు ముందుగా 89850 94499 సెల్ నంబర్‌కు తమపేరు, సెల్ నంబరు, జిల్లా వివరాలను వాట్సాప్‌లో పంపాలి.

అవగాహన సదస్సు తేదీ:
జూలై 2, 2023 (ఆదివారం)

వేదిక:
శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం, హిందూ కళాశాల ఎదురు, మార్కెట్ సెంటర్, గుంటూరు

సమయం:
ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

వివరాలు పంపించాల్సిన ఫోన్ నంబర్ : 89850 94499

వ్యవసాయ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట రూరల్: ఆచార్య యన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాంలో దూరవిద్యా కేంద్రం ద్వారా వ్యవసాయ సంబంధిత కోర్సులకు దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కో-ఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులైన సేంద్రియ వ్యవసాయం, మిద్దె తోటల పెంపకం, తేనెటీగలు, పుట్టగొడుగుల పెంపకంపై రెండు నెలల కాలపరిమితి కోర్సుల్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కో కోర్సుకు రూ.1500 చొప్పున ఫీజు చెల్లించి, పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జులై 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 8008788776, 8309626619 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.1000, గరిష్ఠ ధర రూ.2000, మోడల్ ధర రూ.1500 వరకు పలికింది.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Ag.B.Sc
SPOT ADMISSION
Govt. University-4 Years Course
ICAR Education -No Donation
No EAMCET Rank - 100% Field & Lab
Agri tours- Bank Loan Avalabile
AMARAVATI INSTITUTE OF AGRICULTURE SCIENCE
JKC College Road, Guntur
7989345455, 9393477787

EDUCATION

■ Ag. B.Sc - SPOT ADMISSIONS, 4 years, ICAR Education, Govt. University, Bank Loans eligible. Cont: 7989345455, 9393477785

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificates, Transcripts Career Guidance / Counseling, Job Opportunities, Etc Ph : 93475 62708

■ 10th / Inter Failed (Dont worry) Complete in Short Period and Join for Further Studies in 2023-2024, and Also complete Degree in Short Period, Pass Guarantee Guidence. Ph : 90599 10102

ADMISSIONS

■ ఉచిత విద్య, ఉచిత వసతి SC, ST, BC, మైనార్టీ విద్యార్థులకు ANM,GNM, అనస్థీషియా, రేడియోగ్రఫీ,OT,మెడికల్ ఇమేజింగ్,DMLT,మేల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. 8885999144

అగ్రికల్చర్ డిప్లొమా అడ్మిషన్లు

■ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల్లో (2023-24) అడ్మిషన్లు కలవు. Q: 10th / ఇంటర్ ఫెయిల్, టైమ్: 2సం॥లు . Con. శారద వ్యవసాయ పాలిటెక్నిక్, మేదరమెట్ల. ✆ 83284 75757

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI ల కు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

REAL ESTATE

■ గుంటూరు అర్బన్ & రూరల్ జనచైతన్య ప్రైవేటు వెంచర్‌లోని ప్లాట్లు అమ్మకము నకు, కొనుగోలుకు కావలసినవారు సంప్రదించండి.✆9381864443

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్చ తరువు, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,పెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కో॥ 9492770739

■ గుంటూరు, శివగంగ కన్స్ట్రక్షన్ ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు ఆటు ఇటు హోటల్, బస్ట్ అడ్డరోడ్డులో త్రిబుల్ బెడ్రూం ఫ్లాట్లు ఫ్లోర్‌కి ఒకటి అమ్మకానికి కలవు. గుంటూరు, గోరంట్ల తూర్పు బజార్ దాటి పావయ్య నగర్ 3వ లైన్‌లో 120 గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలవు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర: 9848825956, 9494295654, 7095949243

■ గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, కాకాని,గోరంట్ల,లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, ok సిటీ, మెగా సిటీ, రాజధానిలో ఫ్లాట్స్, పొలాలు కోసం సంప్ర: 8639001165, 9849473838

FLAT FOR SALE

■ గుంటూరు శ్యామలనగర్ 10వలైన్ సు దర్శనం అపార్ట్‌మెంట్ నందు 3BHK, 1535Sft పడమర ఫేస్ 1వ ఫ్లోర్ ఫుల్ ఫర్నీచర్ ఫ్లాట్ అమ్మకం. 9505033489

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, ఆంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ అమరావతి రోడ్ శివా గ్రీన్ వ్యాలీలో ఫుల్ ఫినిష్డ్ రెడీటూ ఆక్యుపై ఫ్లాట్ నెం.409 అమ్మకానికి కలదు. 9440652119

■ Ready to occupation full finished 2BHK Flat's Green Park apartment, Nallapadu, 1230Sq.ft All are East Facing RERA, SBI Approved. 9292456799

■ గుంటూరు నల్లపాడురోడ్డు, సీతారామ్‌నగర్‌లో దీప్తీస్ Mansion అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.308, 2BHK, 1160 SFT ఉత్తరం ఫేసింగ్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును✆9494308651

■ ఉండవల్లి సెంటర్‌లో 1250 sft, 45 లక్షలు, 25 లక్షల్లో 650 sft తో 2BHK ఫ్లాట్లు, 136, 145 గజాల ఇండిపెండెంట్ హౌస్ G+1 అమ్మకానికి కలదు. 9666000702

■ Sriya Homes, 8th lane Syamala nagar, Guntur, Flat no.102,1250 Sft @ Rs.4,200/- Per Sft. Ph : 90521 81919, 90520 11919

■ 1525 Sft 3 BHK Flat, East Facing with Car Parking, Dwaraka Nagar 1st Line, Guntur. Ph : 98661 81235

HOUSE FOR SALE

■ ఇన్నర్ రింగ్ రోడ్డు శ్రీ కృష్ణన్ ఫంక్షన్ హాల్ ప్రక్కన భవానినగర్ 1వలైనులో 3బెడ్‌రూమ్ డూప్లెక్స్ హౌస్ లిఫ్ట్ మరియు కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. 9493444478

■ గుంటూరు-నల్లపాడు-అంకిరెడ్డిపాలెం రోడ్‌లో సాయిబాబా గుడి దగ్గర సుదీర్ఘ అనుభవం కలిగిన బిల్డర్ చే 150, 170, 180 చ.గ.లలో ఇండిపెండెంట్ హౌస్,విల్లాస్ కట్టించి ఇవ్వబడును. 9848740060

■ హరిప్రియ గంగ కన్స్ట్రక్షన్స్ గుంటూరు, గోరంట్ల నందు తూర్పు బజార్, దాటి పావయ్యనగర్ 1వలైను లో 120గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు పడమర ఫేసింగ్ అమ్మకమునకు కలదు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర॥ 9848557213

■ తెనాలి గంగానమ్మపేటలో 4 బెడ్ రూమ్ కలిగిన ఇల్లు అమ్మకమునకు కలదు, బస్టాండ్‌కు దగ్గరలో సంప్ర॥ ✆9966170180

■ విజయవాడ కాజా టోల్‌ప్లాజా దగ్గర 29 Acer 4BHK, గేటెడ్ కమ్యూనిటీ, రెడీ టూ మూవ్ విల్లాస్ Sft కాస్ట్ 6200/- ఆఫర్ Price 5499/- బ్యాంక్‌లోన్ సదుపాయం. అంజనాద్రి ప్రాజెక్ట్ 7995761086

■ గుంటూరు, భరత్‌పేట 6వ లైనులో ఫస్ట్ క్లాస్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు. సంప్రదించండి ✆ 83090 03211

AGRI LAND FOR SALE

■ గుంటూరు – నరసరావుపేట రోడ్ ఫేసింగ్‌తో వేమూలూరిపాడు గ్రామం వద్ద 3 ఎకరాల 33 సెంట్లు గ్రోవర్ పెట్టిన పొలం అమ్మబడును✆9030116616

LAND FOR SALE

■ AT అగ్రహారం 7/3 SBI (Opp) 2nd క్రాస్ (25x37 దక్షిణం 102 1/2) (37x64 తూర్పు దక్షిణం కార్నర్ 261)గ॥ ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు✆9985496826

■ 4ఎకరాలు అమ్మకానికి – చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామంలో – హైవే బైపాస్‌కు 3కి.మీ దూరంలో సంప్ర॥ 9492989463

OLD BUILDING

■ పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగులకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. Cont Babu: 8309522597

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

PLOT FOR SALE

■ లగ్జరీ ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్‌తో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న GMC పరిధి గోరంట్ల నందు అమరావతి రోడ్డుకు దగ్గరగా 200చ॥గ॥ 400చ॥గ॥ స్థలాలు అమ్మకమునకు కలవు. బ్యాంకు లోను సౌకర్యం కలదు. 9393994956

■ ఉడా అప్రూవల్ ప్లాట్, రాజీవ్ టౌన్షిప్ బే-అవుట్‌లోని ప్లాట్ నెంబర్452, పడమర ఫేసింగ్ 250 చదరపు గజాలు, 40 అడుగుల రోడ్డు కలిగిన ప్లాట్ అమ్మబడును. 9849719999

■ గుంటూరు-విజయవాడ హైవే కాజ దగ్గర CRDA అప్రూవ్ మెగా గేటెడ్ కమ్యూనిటీలో బడ్జెట్‌లో ఓపెన్ ప్లాట్లు, విల్లాస్ కలవు. 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9966666034

■ గుంటూరు బస్టాండ్ 1 Km వెంకట్రావు నగర్‌లో ఫ్లాట్ తర్వాతే ఆర్టీసీ కాలనీ వస్తుంది 30X40=133 దక్షిణ ఫేసింగ్ 30 ఫీట్ రోడ్, గజం రేటు 21,500/– Ph: 9491338165

■ గుంటూరు రింగ్‌రోడ్డు సెకండ్ ఫేస్‌లో పడమర ఫేసింగ్ కలిగిన 146 గజాల (23.5x56 = 146) స్థలం అమ్మకమునకు కలదు✆6305874799

■ అమరావతి రోడ్డు లాం చలపతి స్కూల్ ప్రక్కన మెయిన్‌రోడ్ దగ్గరలో 320 చ॥గ॥ స్థలం అమ్మబడును ✆ 8247076950

■ చిలకలూరిపేట-నరసరావుపేట 187A హైవే రోడ్డుకు దగ్గరగా 155 Sq.Feet రోడ్డుకు ఆనుకొని ఉడా అప్రూవల్ గల NR డెవలపర్స్ వెంచర్ నందు 150–250 చ॥గ॥ వరకు ప్లాట్లు కలవు. చగ॥4800✆7702787797, 9700565357

■ గుంటూరు మట్టుగుంట కోదండరామయ్యనగర్ 3వలైను దక్షిణం ఫేసింగ్ 250 చ॥గ॥(45x50) స్థలము అమ్మకమునకు కలదు. తక్షణమే ఇల్లు కట్టుకునే విధంగా ఉన్నది✆9494800279

■ గుంటూరు మట్టుగుంట మెయిన్ హైవే ప్రక్క 80 అడుగుల VIPమెయిన్‌రోడ్డు Bosemiu ఎదురు తక్షణమే ఇంటి నిర్మాణమునకు అనువైన 171చ॥గ॥ (56.90x27.06) ఉత్తరం ఫేసింగ్ స్థలము అమ్మకమునకు కలదు✆9848590024

■ గుంటూరు, సంపత్‌నగర్, అప్పలాల కంపెనీకి దగ్గరలో తూర్పు మెయిన్ రోడ్ ఫేసింగ్‌లో 48x57 కొలతలు కలిగిన 300చ.గ ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 9848918203

■ గుంటూర్ మిర్చి యార్డ్ దగ్గర "శ్రీరామ్ నగర్" మెయిన్ రోడ్ ఆనుకొని 450చ॥గ॥ (40X100) ఉత్తరం దక్షిణం గల కమర్షియల్ స్థలం అమ్మకం. సంప్ర: 9397176089.

TOLET

■ పల్నాడుజిల్లా నరసరావుపేటలోని పాతూరులో గల ASR ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న D.No: 4-1-30 నందు 10x12 షాపులు అద్దెకుకలవు✆9441691364,9885333646

■ గుంటూరు,ఓల్డ్‌క్లబ్‌రోడ్డు, గుంటూరువారితోట 7వ లైను ర్టిఫ్ హాస్పిటల్ ప్రక్కన 100 చగ॥గల ఇళ్ళు 100% వాస్తు ల్యాబ్‌లకు,హాస్పిటల్ & ఇతర కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును✆9052162880, 9030357035

■ House For Rent 1st & 3rd Floors, Nagarampalem, Guntur. Contact : 97003 89616

LEASE

■ సుమారు 20 ఎకరముల వ్యవసాయ భూమి కౌలుకు ఇవ్వబడును. ఇందుకు కావలసిన సీటి వసతి కలదు. ఈ భూమి మార్యాపురం మండలంలో బోడిచర్ల గ్రామములో ఉన్నది. సంప్ర: 96408 47247, 70753 73118

LEASE / SALE

■ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజీ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనోప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

LEASE / RENT

■ AC 6.60 Land with compound wall & 2500 sft godown on nrt Rompi charla road 2km from Nrt collectorate for lease. Cont: 9704731743

■ గుంటూరు, కాకాని రోడ్‌లోని అన్నపూర్ణ షాపింగ్ కాంప్లెక్స్ 5వఫ్లోర్‌లో 20,000చ.అ.ల కమర్షియల్ ప్రిమిసెస్ అమ్మబడును. లీజ రీజు / అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. 8888863333

SERVICES

■ LEAK PROFF WORKS స్లాబ్‌లీకేజీలు, వాటర్‌ట్యాంక్ లీకేజీలు,వాష్‌రూమ్ లీకేజీలు వాష్ ఏరియా లీకేజీలు, గోడలు చెమ్మ ఊరుట 100% ఆపబడును✆7075558363

■ ఫ్రాంచైజ్ ఆఫర్: మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి జిల్లాల వారీగా ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Manpower & Security. Cell : 70326 10569, 70931 25169.

AGRI BUSINESS

■ స్పిరులినా (సముద్రపు నాచు) పెరల్స్ (ముత్యపు చిప్పలు) పెంపకం కొరకు సంప్రదించండి. అధిక ఆదాయం పొందండి ✆ 93468 61639

SEEDS

■ వరి విత్తనములు: BPT 5204- 25 Kgs - 810/- మిగతా రకాలు - 945/-, FSలు: 1260/-, మినికిట్ రకాలు : 1440/-, RNR 31479, RDR 1162, 33124, 27356, 21278. Cont: 94906 23039

BUSINESS OFFER

■ బిజినెస్ పార్టనర్ కావలెను. మంచి ఆకర్షణీయమైన ఆదాయం సంప్రదించండి ✆8885351707

■ Get Monthly Income మీ అకౌంట్‌లో పెట్టుబడి పెట్టుకొని నెలకు CASH సంపాదించే అవకాశం మీకు మా సంస్థ నుండి సహకారం లభిస్తుంది. సంప్ర॥ 9603198091

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183837

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ కాపు 32, విజయవాడలో సొంత ఇల్లు 50వేలరూ॥ ఆదాయం ఉన్న 2nd మ్యారేజ్ యువకునికి కుల కట్న ప్రసక్తిలేని వధువు కావలెను. సంప్ర॥ ✆9441275534

■ డైవర్స్, కుల, కట్న పట్టింపు లేదు. B.Tech, 45y, 5'-9", జాబ్ చేస్తున్న ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేదు, డైవర్సీ 50 సం॥లోపు 1,2వ వధువు కావలెను ✆ 95533 54288

MINI GEEZER

■ శ్రీ గాయత్రి మినీ గీజర్స్ (5 sec.లో వేడి నీళ్ళు) సేల్స్ చేయుటకు డీలర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం. సంప్ర. సెల్ : 98663 32323, 95506 92836.

PASSPORT MISSING

■ పోలూరి ధనలక్ష్మి W/O కోటిరెడ్డి, D.No: 2-75 అంకిరెడ్డిపాలెం గుంటూరు-5, నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ (Z7338079) గుంటూరు నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోయినది✆7382380448

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావణ్య పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్: 8978672824, 9848131213

WANTED

■ కొండవీడు ENT హాస్పిటల్స్ నందు ఆడియోలాజిస్ట్(B.Sc, M.Sc) కావలెను. అడ్రస్: నరసరావుపేట, పల్నాడు డిస్ట్రిక్, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్స్: 9440758731, 7981546446

■ అమెరికాలోని తెలుగువారి రెస్టారెంట్‌లో రుచికరమైన వంట తయారీ కోసం వంటవారు కావలెను. వీసా ఉన్నవారు వెంటనే పంపబడును. మంచి జీతం: 9949054914

■ నైట్ డ్రైవర్లు కావలెను. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. జీతం: 11,000/– ఇవ్వబడును. మాస్టర్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 9248722282

■ Wanted Full Time & Part Time mother Teachers, Helping Teachers, Care Takers, Tiny Tots School Mahatma Gandhi inner Road, Guntur. 9491475531, 9866833777

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జ్ నందు పనిచేయుటకు మేనేజరు కావలెను. లోకల్ వారికి మాత్రమే. జీతం: 12,000/– సంప్ర॥ 7794946666

■ Wanted Branch Manager Salary 25,000/-pm, Qua: Any Degree passed computer knowledge and Management Experience Age 40 to 50 yrs. Cont: Chinnari Lokam Show Room, Guntur. 6300435839

■ సిటీ జంబో జరాక్స్ 9/1, అరండల్‌పేట, గుంటూరు నందు పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువతీ యువకులు కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 0863-2239218

■ శ్రీరామ్ ఫైనాన్స్ నందు లైఫ్ ఇన్సూరెన్స్ డివిజన్ లో వినుకొండ మాచర్ల సత్తెనపల్లి నుండి సేల్స్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ / 35సం॥లోపు మార్కెటింగ్ అనుభవం గల వారికి ప్రాధాన్యత. 9502008459

■ PRO కావలెను. గుంటూరు కొత్తపేటలోని యశ్రాస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న PRO కావలెను. అనుభవమును బట్టి జీతం సం॥ 9398281363, 9618955448

■ నరసరావుపేటలోని మా ఆఫీసులో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్స్, లేడీ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. శాలరీ: 10,000–15000. 7978724882, 9959470560

■ ఉచితంగా అల్యూమ్ డిజైనింగ్ వర్క్ నేర్పించి ఉద్యోగం కల్పించబడును. బేసిక్ జీతం కలదు. స్త్రీలకు మాత్రమే. అ:10th,ఇంటర్, డిగ్రీ✆70933 33233

■ గుంటూరు సిటీలోని AIRTEL ఆఫీసు నందు వర్క్ చేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను✆98082 22223

■ గుంటూరు NGO కాలనీలోని IFBవాషింగ్ మిషన్ ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్ నందు వర్క్ చేయుటకు టెక్నీషియన్స్, లేడీ టెలికాలర్లు కావలెను. Qul: ఇంటర్/డిగ్రీ✆8019575034, 7842425539

■ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నందు వర్క్ చేయుటకు లేడీ కౌన్సిలర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.Qul: డిగ్రీ & MBA,జీతం 15K-20K✆9866649903

■ గుంటూరు అమరావతిరోడ్డు పోస్టల్ కాలనీ నందు ప్రముఖ గ్రూప్ హౌస్‌లో పనిచేయుటకు పెళ్ళి అయిన వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు✆9160588272

■ Wanted Experienced Waiters in Inner Square Food Plaza. Age:20-35Y. Good Salary. Cont: ✆8500445123

■ గుంటూరుసిటీ పనిచేయుటకు చెడు అలవాట్లు లేని, అనుభవం గల డ్రైవర్ కావలెను. గుంటూరు సిటీ వారికి మాత్రమే✆9848199989

■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవంను బట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించండి. 8639698855

■ లక్ష్మీపురం మెయిన్‌రోడ్, పాత చైతన్య కాలేజీ ఎదురు, నందివరం పిండివంటలు స్వీట్ షాప్ నందు పిండివంటలు చేయుటకు మరియు సేల్స్ గర్ల్స్ అనుభవం గల వారు కావలెను. 7396424082

■ నర్సులు (ANM, GNM) కావలెను. గుంటూరు కొత్తపేటలోని యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు నర్సులు కావలెను. సం: 9398281363, 9618955448

■ గుంటూరు, బ్రాడీపేట 6/15 నందు లక్ష్మీ సేవలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (పురుషులు) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Q: 10th, ఇంటర్, డిగ్రీ, టైం: ఉ.9.00- సా.7.00. సంప్ర: 8688815111

■ గుంటూరు సిటీ నందు ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు 18 నుండి 30సం॥ గల పురుషులు, స్త్రీలు కావలెను. జీతం:8000–15000. ఫ్రీ ట్రైనింగ్, Qul:10th-MBA✆8440853088

■ గుంటూరు కోరిటిపాడు గాంధీ బొమ్మ దగ్గర ఇండిపెండెంట్ డబుల్ B/R తూర్పుఫేసింగ్ ఇల్లు ఫ్యామిలీలకు, ఆఫీసులకు అద్దెకు కలదు. కారు పార్కింగ్ సౌకర్యం కలదు✆7866360370

■ M.P. సుదర్శనం & సన్స్ H.P. పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్ /గార్ల్స్ కావలెను. సంప్ర: హిందూ కాలేజీ జంక్షన్, గుంటూరు. 8885008882

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20–50, 10th పాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 8019520131

■ గుంటూరు లోకల్‌లో చెదల నివారణ పని చేయుటకు వర్కర్స్ పురుషులు కావలెను. వయసు 18-40, Time: 9am to 6pm. ph: 7013674154

■ వాచ్‌మెన్ ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యా భర్తలు కావలెను. భార్య, భర్తలకు ఉచిత వసతి కలదు. యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, భగత్ సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట , గుంటూరు. సంప్ర॥ 9398281363, 9618955448

■ బస్సుడ్రైవర్ కావలెను. బస్సు నడుపుటలో అనుభవం గల డ్రైవర్ సంప్రదించగలరు. తులసీ సీడ్స్, పేరేచర్ల ✆9133642223, 7989622678

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేటు దగ్గర HP పెట్రోల్‌బంక్‌నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్, పంప్ బాయ్స్ & గార్ల్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం✆8555834744

■ గుంటూరుసిటీ కొత్తపేటలోని లక్ష్మీ మెడికల్ ఏజన్సీస్ నందు పని చేయుటకు P/T, F/T స్టాఫ్ M/F కావలెను ✆9866011863

■ కనీసం 5సం॥ అకౌంట్స్ విభాగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్స్ కావలెను. తులసీ సీడ్స్ అరండల్‌పేట 4/5 గుంటూరు hr.manager@gmail.com ✆9133642223, 9666111347

■ An Agri based company seeks the candidates for following positions with min. 3 to 5 years experience Civil supervisors, Line / Loading & Unloading Supervisors. Computer Operators, Jr.Ele. / Mech. Helpers (Freshers can apply). 9966012593

■ Wanted Sales executives for NEXA car showroom in Guntur. Experience/ Freshers in sales can apply. 9100787054

■ షోరూమ్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం(మేల్)15,000/ – జీతం(ఫిమేల్)12,000/- అర్హత ఇంటర్ పాస్ వయస్సు: 26–35 సం॥ లోపు, చిన్నారిలోకం షోరూమ్, లక్ష్మీపురం, గుంటూరు. సంప్ర॥ 6300435839

■ గుంటూరు బ్రాడీపేట మెయిన్‌రోడ్‌లోని Mandi Arabic Restaurant నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్టులు కావలెను. మంచిజీతం ✆ 9856595959, 9949977987

■ గుంటూరు, తెనాలిలోని మాఆఫీస్ (లాజిస్టిక్స్) నందు పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీతం.20000-25000✆7386214432, 9110590535

■ English EVS & Hindi Teachers for Primary Mother Teacher for L.K.G must speak fluent English. Cont: 9704873713

■ ట్రాక్టర్లు & వ్యవసాయ పనిముట్లు మార్కెటింగ్ చేయుటకు తెనాలి, గుంటూరు, మంగళగిరి, పిడుగురాళ్ళలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. 7995078156, 7995078163

■ గుంటూరు మంగదాస్‌నగర్‌లోని సిస్కో కళాశాల నందు హాస్టల్ వార్డెన్స్ లేడీస్ / జంట్స్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర ✆9701666645, 9703754444

■ నరసరావుపేటలో మీ సేవలో ఆన్‌లైన్ వర్క్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి. 9052011288, 7013618982

■ ప్రముఖ సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం:8వేలు -10 వేలు. సంప్ర॥ ✆9642094109

■ గుంటూరు మంగదాస్‌నగర్‌లోని సిస్కో కళాశాల నందు పనిచేయుటకు Tally నందు అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను✆9701666647, 9703694444

■ గుంటూరు అరండల్‌పేటలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను✆9502924626

■ స్టోన్ ఆఫ్ గోల్డ్ జ్యూయలరీ అరండల్‌పేట 6వ లైను నందు వర్క్ చేయుటకు సేల్స్ గర్ల్స్ ఇంచార్జ్ కావలెను. Qul:10th-డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం, అనుభవం గలవారికి ప్రాధాన్యత✆8099577773

■ తాడేపల్లి బైపాస్‌లోగల ప్రముఖ S.S రెస్టారెంట్ లో పని చేయుటకు సర్వింగ్ స్టాఫ్ (Male/Female) వెంటనే కావలెను. మంచి జీతం: 8247406087/7489748748

■ గుంటూరు అడ్వకేట్ ఆఫీస్ నందు లీగల్ ఒపీనియన్స్ మరియు దావాలు టైప్ చేయుట కొరకు అనుభవం కలిగిన స్టెనో మరియు టైపిస్ట్ అభ్యర్థులు కావలెను. మంచి జీతం కలదు. 7997979599

■ ప్రముఖ కంపెనీ నందు నరసరావుపేట, వినుకొండలలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. అః 7-డిగ్రీ(పాస్/ఫెయిల్) వయసు 30సం॥లోపు, జీ:10,000–30,000. సంప్ర॥ 8977771666

■ గుంటూరు నల్లపాడు, పొన్నూరు, పెదపలకలూరులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ -1 కావలెను.జీః13-15వేలు.9100097782

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520.

■ Wanted Receptionist cum Telecaller with computer knowledge Manvi Solutions, Beside Kritunga Restaurant, Stabhalaga- ruvu, Guntur ✆ 98855 51345, 96422 21345

■ చెన్నై అనురస్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077.

■ ఇంట్లో ఉంటూ వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. ఏరియా బోయిన్‌పల్లి, హైదరాబాద్ సంప్రదించు ఫోన్ : 7013046377.

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవచేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 28,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966588882, 9963489661.

■ Collection Exe Required at Guntur, Thenali, Bapatla for Bank, Sal Upto 17K. Ph: 8639559066

■ Wanted Teachers VIII to X (Maths) Salary 15000 to 25000 with (Accomadation) Contact ✆ 99633 92541, Nalanda Highschool, Yerragonda Palem, Prakasam Dt. A.P.

■ WANTED FIELD COLLECTION Executives in Narasaraopet, Chilakaluripet, Sattenapalli & Guntur. Experience Preferred. Salary + Incentives. For Further Details Contact: 63004 90073, 90525 24750.

■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- Full Time15,000 to 18,000/-. Contact : 8125411997.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100-మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పెట్టెలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశదంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కాలిబాట వంతెనలు అభివృద్ధి చేస్తాం

- మంత్రి మేరుగ నాగార్జున
- రెండు మండలాల్లో ర్యాంప్‌లు, కల్వర్టులు నిర్మాణానికి చర్యలు
- ఎంపీ నిధులు రూ. 58 లక్షలతో పనులు


వెల్లటూరులో స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

వెల్లటూరు(భట్టిప్రోలు): ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని కృష్ణా పశ్చిమ బ్యాంక్ కెనాల్‌పై కాలిబాట వంతెనల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తెలిపారు. శనివారం ఆయన మండల పరిధిలోని వెల్లటూరు వద్ద ఉన్న కాలిబాట వంతెన ర్యాంప్ పనులకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలోని ఆలపాడు, చిలుమూరు, వెల్లటూరు ప్రాంతాలలోని కాలిబాట వంతెనల వద్ద ర్యాంప్‌ల ఏర్పాటు, బాక్స్ కల్వర్ట్‌ల నిర్మాణానికి బాపట్ల ఎంపీ నందిగం సురేష్ నిధులు రూ.58 లక్షల వ్యయంతో పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఓల్డ్ వేమవరం చానల్‌కు ఇరువైపులా రైతులు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో అభివృద్ధి చేసి చానల్‌లో గుర్రపు డెక్క, తూటి కాడ తీయించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌటూరి లక్ష్మి, వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఈఈ మల్లిఖార్జున రావు, డీఈ దీనదయాళ్, ఏఈలు కస్తూరి రఘుబాబు, సాంబశివరావు, అబ్దుల్ సలామ్, పంచాయతీ కార్యదర్శి ఎ.రామ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు బొల్లెద్దు ప్రతాప్, గురిందపల్లి, సునీల్, నున్నం ఆనంద్, మాతంగి రత్నకుమార్, చౌటూరి రవీంద్ర, మందపాటి బాబురావు, దారవత్ స్వామి పాల్గొన్నారు.

విద్యుత్ లోక్ అదాలత్‌లో సమస్యకు పరిష్కారాలు

లోక్ అదాలత్ చైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మానుయేల్


మాట్లాడుతున్న ఇమ్మానుయేల్

అద్దంకి: విద్యుత్ వినియోగదారుల సమస్యలను లోక్ అదాలత్ ద్వారా అక్కడికక్కడే పరిష్కరిస్తామని లోక్ అదాలత్ చైర్ పర్సన్, రిటైర్డ్ జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.విక్టర్ జాన్ ఇమ్మానుయేల్ అన్నారు. స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో శనివారం ఏపీ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు, లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుంచి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు సమస్యలు వస్తే అధికారులను నిలదీసే ఫోరమ్, కోర్టు ఉంటుందని వినియోగదారులు గుర్తుంచుకోవాలన్నారు. అందులో న్యాయపరమైన సమస్యలన్నీ పరిష్కరిస్తారని వెల్లడించారు. అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించే సమయంలో ఆ ఇంట్లో ఏసీ ఉంటే దాని ఫొటో తీసి వినియోగదారు సెల్‌కు మెసేజ్ పంపించి, ఆ ఇంటి గోడపైన నోటీసు అతికించి రావాలన్నారు. తద్వారా వినియోగదారు వాడిన వస్తువును తరువాత మార్చి మేము ఆ వస్తువు వాడనే లేదనే అవకాశం లేకుండా పోతుందన్నారు. పారదర్శకత కోసం ఆ పని చేయాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా మెసే జ్ రూపంలోనూ, అర్జీ రూపంలోనూ వాట్సాప్ రూపంలో నూ వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎస్ఈ కేవీజీ సత్యనారాయణ, వెంకటకృష్ణ, ఈఈ మస్తాన్‌రావు, డివిజన్ పరిధిలోని డీఈలు, ఏడీలు, ఏఈలు, ఆడిట్ సిబ్బంది, హెల్పర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర మద్యం స్వాధీనం

- ఇద్దరు వ్యక్తులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సెబ్ సీఐ శ్రీనివాసరావు



బాపట్లటౌన్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులను ఎస్ఈబీ అధికారులు అరెస్ట్ చేశారు. సెబ్ సీఐ ఎస్. శ్రీనివాసరావు శనివారం వివరాలు వెల్లడించారు. కర్లపాలెం మండలం, సత్యవతిపేట గ్రామానికి చెందిన కప్పల నారాయణ రెడ్డి, పిట్టలవానిపాలెం మండలం, కొత్తపాలెం గ్రామానికి చెందిన మారుబోయిన వెంకటేశ్వర రెడ్డిలు ఇతర రాష్ట్రాల్లో లభ్యమయ్యే నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ బాటిల్స్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా ఏపీకు తీసుకువచ్చి జిల్లాలోని పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ఈ విషయంపై నిఘా పెట్టడంతో ఇరువురు నిందితులను శనివారం కర్లపాలెం మండలం, సత్యవతిపేటలోని నారాయణరెడ్డి నివాస గృహంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుల వద్ద నుంచి 750 ఎంఎల్ పరిమాణం కలిగిన ఓల్డ్‌మంక్ త్రిబుల్ ఎక్స్ రమ్ 186 బాటిళ్లు, ఆఫీసర్స్ చాయిస్ ప్రెస్టీజ్ విస్కీ 750 పరిమాణం కలిగిన 41 బాటిళ్లు చొప్పున మొత్తం 227 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇరువురు నిందితులపై 1995 ఏపీ ప్రొహిబిషన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. ఇరువురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచామన్నారు. సెబ్ ఎస్ఐ ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం


పూజలు చేస్తున్న ఎంపీ మోపిదేవి

రేపల్లె: పట్టణంలోని హజరత్ సయ్యద్ బురానుద్దీన్‌షా అవులీయా 80వ ఉరుసు మహోత్సవాలు శని వారం రాత్రి వైభవంగా నిర్వహించారు. దర్గా షరీఫ్‌కు ఆయన స్వర్గస్తులైన ప్రదేశం మద్రాసు ఫకీర్ల మేళాలతోను బాణ సంచాలతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తూ గంధాన్ని తీసుకువచ్చారు. కుల, మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భక్తజనులు బాబా సమాధి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజయవాడ వారిచే పాట కచేరీ చేశారు.

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు బాబా సమాధిని దర్శించుకుని ప్రత్యేక నమాజులు నిర్వహించారు. కార్యక్రమంలో బవుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ షేక్ జమీర్, ఆర్గనైజర్లు షేక్ కాలే, సలీమ్, ఆరీఫ్, లాఖత్‌భాషా, షేక్ సాజీ, డొక్కు గోపి పాల్గొన్నారు.

మానటరింగ్ సభ్యుడి పరిశీలన

చినగంజాం: మండల సముదాయ ప్రాంగణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సభ్యుడు కట్టా శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. శనివారం పాఠశాలను సందర్శించిన ఆయన అకడమిక్ ఇయర్‌కు సంబంధించి నమోదైన 247 అడ్మిషన్లలో ఎస్సీ, ఎస్టీ బాలికల వివరాలు ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓ సుమాంజలీ పాల్గొన్నారు.

వృద్ధురాలి మృతి

పర్చూరు (చినగంజాం): ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. ఈఘటన శనివారం స్థానిక పర్చూరు బస్టాండ్ వద్ద జరిగింది. పోలీసుల కథనం మేరకు.. ఇంకొల్లు మండలం కొణికి గ్రామానికి చెందిన గట్టు విజయదుర్గ (72) గ్రామానికి వెళ్లేందుకు పర్చూరు బస్టాండ్‌కు వస్తోంది. ఈక్రమంలో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఆమె కుడి భుజాన్ని ఢీకొనడంతో ఒక్కసారిగా కింద పడింది. బస్సు వెనుక టైర్లు వృద్ధురాలపై ఎక్కడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యుల బోరున విలపించారు.

QIS WALK - IN INTERVIEW
GROUP OF EDUCATIONAL INSTITUTIONS
Vengamukkapalem, ONGOLE, AP., E-mail hr.jobs@qiscet.edu.in
Cell: 92464 19574, 92464 19542, 98662 68129.
WANTED
QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
PROFESSORS & ASSOCIATE PROFESSORS: (only Ph.D.): CSE, ECE
ASSISTANT PROFESSORS : CSE, IT, CSE (AI&ML), CSE (DS), ECE (Knowledge in Computer Science Subjects), EEE, Civil, MBA, Chemistry, Mathematics, Physics, Statistics & Biology
- Programmers : MCA/ B.Tech.-CSE
- Lab Technicians: B.Tech./ Diploma – ECE, CE & EEE

Date : June 26, 2023 (Monday) to July 01, 2023 (Saturday)
Time : 10:00 AM to 05:00 PM
Venue: QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY, ONGOLE, AP
Secretary & Correspondent

O/o THE PROJECT DIRECTOR
DWMA: BAPATLA DISTRICT
SHORT TENDER NOTICE
Rc.No.SA/120/2023 Date: 24.06.2023.

Sealed tenders are invited from the qualified Suppliers for Supply of M.Books and Muster Roll Formats.

1. Tender schedules will be issued from **26-06-2023** by **11.00 AM**. Supplier has to file separate Tender schedules for M.Books and Muster Roll Formats.
2. The Cost of Tender Schedule is **Rs.2,000/-** (Rupees Two thousand only) and should be paid in cash at office of the Project Director, DWMA, Bapatla which is non refundable.
3. The last date for issue of Tender Schedule is **04-07-2023** by **02.00 PM**.
4. The last date for submission of Tender Schedule is **04-07-2023** by **05.00 PM**.

for Joint Collector & Chairperson,
DPC, Bapatla District.